# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ - బి.ఎస్.ఎన్.ఎల్

(రిజిష్టర్ నెం: 4906)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - విజయవాడ

## 2వ రాష్ట్ర మహాసభలు - తిరుపతి

తేది: 12-11-2021

డియర్ కామ్రేడ్స్,

2వ రాష్ట్ర మహాసభలు ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలోని శ్రీ కాళహస్తీశ్వర ఆర్య వైశ్య వాసవి నిత్యాన్న సత్రం ట్రస్ట్ నందు డోర్. నెం.20-5-746, తిరుమల బైపాస్ రోడ్, కొర్లగుంట టెలిఫోన్ ఎక్చేంజ్ దగ్గర జరుపుటకు నిర్ణయించడమైనది. చిత్తూరు జిల్లా యూనియన్ వారు మహాసభలు నిర్వహించుటకు ముందుకు వచ్చుట జరిగినది. డిసెంబర్ 13, 14 తేదీలలో మహాసభలు జరుగును.

**డెలిగేట్ ఫీజు** : డెలిగేట్ ఫీజు ఒకొక్కరికి రు.700/-(ఏడువందల రూపాయిలు మాత్రము) గా నిర్ణయించడమైనది.

**డెలిగేట్స్** : ప్రతీజిల్లాలోను తమ జిల్లాలో గల మెంబర్ షిప్‌ను బట్టి 20 సభ్యులకు ఒక డెలిగేట్ చొప్పున మహాసభలకు హాజరగుటకు అవకాశం కలదు. జిల్లాకు 10 మందికి మించకుండా హాజరు కావచ్చును. (ఆయా జిల్లాలలో గల జిల్లా కార్యదర్శి, సర్కిల్ కార్యవర్గ సభ్యులు, సర్కిల్ కో ఆర్డినేటర్‌తో కలుపుకొని) కావున జిల్లా కార్యదర్శులు అందరూ గమనించవలెను.

**జిల్లా మహా సభలు** : జిల్లా మహా సభలు జరుపుకొవలసిన వారు జిల్లా మహాసభలు తప్పనిసరిగా జరుపుకొని రాష్ట్ర మహాసభలలో పాల్గొనవలెను. జిల్లాలన్నియూ జిల్లా మహాసభలు జరుపవలసినదిగా సర్కిల్ కార్యవర్గ సమావేశంలో తెలియజేయుట జరిగినది. ఈ విషయం జిల్లా కార్యదర్శులు అందరూ గమనంలోనికి తీసుకొనవలెను.

**సభాప్రాంగణమునకు రూటు:**

1. తిరుపతి రైల్వేస్టేషన్ నుండి సభా ప్రాంగణము 2 కి.మీ దూరంలో ఉన్నది. ఆటోలు, సిటీ బస్సులు అందుబాటులో ఉండును. సులభముగా సభాప్రాంగణమునకు చేరుకొవచ్చును.
2. తిరుపతి బస్టాండు నుండి సభాప్రాంగణము 1 కి.మీ దూరము. అధిక సంఖ్యలో ఆటోలు అందుబాటులో ఉండును.
3. సభాప్రాంగణమునకు సమీపములో జిల్లాలకు వసతి సౌకర్యము రెండు ప్రదేశములలో ఏర్పాటు చేయడమైనది.

రాష్ట్ర మహాసహలు దిగ్విజయముగా ప్రశాంత వాతావరణములో జరుపుటకు అందరూ సహకరించవలసినదిగా కోరుచున్నాము. చాలాకాలం తర్వాత మరియు వి.ఆర్.యస్. అమలు అయిన తర్వాత జరుగుచున్న మహాసభలు అగుల వలన అధిక ప్రాధాన్యత సంతరించుకొన్నవి. ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు హాజరగుటకు అవకాశం కలదు. జిల్లా కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకొనవలయును. జిల్లాల వారీగా ఎంతమంది వచ్చేది నవంబర్ 30వ తేదీ లోపు సర్కిల్ యూనియన్ మరియు తిరుపతి రిసిప్షన్ కమిటీ వారికి తెలియపర్చవలయును. చలికాలం మరియు తిరుపతి కొండ ప్రాంతం అగుటవలన చలి ఎక్కువగా ఉండును. కావున అందరూ దుప్పట్లు, బెడ్‌షీట్స్ తెచ్చుకొనవలెను.

రూములు, వసతి సౌకర్యములు మొదలగు వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించవలయును.

1. కా॥ రఘుపతి, జిల్లా యూనియన్ అధ్యక్షులు-9491303895,
2. కా॥ బి. గురప్ప, జిల్లా కార్యదర్శి - 9490000444
3. కా॥ కె. ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి - 9491303747

ధన్యవాదములతో....

భవదీయుడు

(సిహెచ్. చంద్రశేఖరరావు)
సర్కిల్ కార్యదర్శి
సర్కిల్ కార్యవర్గం తరుపున